జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 6-1-2026 పేజీలు : 16

### ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని

# విజయవంతం చెయాలి

**బాల కార్మికుల నిర్మూలనకు సమిష్టిగా పరిచేయాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 5 (ప్రజాజ్యోతి):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షంచాలని ఆడిషినల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు అందరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో...

5 లో..



# కొండగట్టు గిరి ప్రదక్షణకు మహర్దశ

**- కొండగట్టు గిరిప్రదక్షణ కొరకు రోడ్డు పరిశీలన**

**- అరుణాచలం, సింహాచలం తరహాలో గిరిప్రదక్షణ ఏర్పాట్లకు ప్రణాళిక రూపకల్పన**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**మల్యాల,డిసెంబర్ 5,ప్రజా జ్యోతి:** కొండగట్టు గిరి ప్రదక్షణకు మహార్దశ ప్రారంభం కానుంది. గిరి ప్రదక్షణ చేసే భక్తుల సౌకర్యాల దృశ్య ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతంలో భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం కొండగట్టు గిరి ప్రదక్షణ రోడ్డు మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకొండగట్టు ఆలయం చుట్టూ భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి కావాల్సిన ఏర్పాట్ల గురించి రెవిన్యూ, ఫారెస్ట్, ఆర్ ఒ బి, పంచాయతీ రాజ్ మరియు సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గిరిప్రదక్షణ కొరకు ముఖ్యంగా రోడ్డు విస్తారంగా ఉండాలని మార్గ మధ్యలో భక్తులకు త్రాగునీరు, శౌచాలయాలు, విశ్రాంత కేంద్రాలు తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

మిగతా 12లో...



**చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పటిష్ట**

# కార్యాచరణ అమలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- యూరియా సరఫరా పట్ల రైతులలో ఏ.ఈ.ఓ లు భరోసా కల్పించాలి**

**- యూరియా సరఫరా, యాసంగి కు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

4 లో..

# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి



**- తేడాలు వస్తే సహించేది లేదు-అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం**

**- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ మెరాలు ఏర్పాటు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి ):** టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు.

మిగతా 10లో...

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-మొత్తం 129 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 05 (ప్రజాజ్యోతి):** ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు.రెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధికారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.**వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి:**జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు. **ఇంచార్జి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు:**జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 5 (ప్రజాజ్యోతి ):** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# టీఎన్జీవోల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, జనవరి 5 (ప్రజాజ్యోతి):** టీఎన్జీవోల క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. కలెక్టర్ పమేలా సత్పతికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు సహా ఉద్యోగ వర్గాలన్నిటికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ఉద్యోగులు మరింత నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, టీజీఓల అధ్యక్షుడుకార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అరవింద్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, హరికృష్ణ, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగారి రమేష్, పోలు కిషన్, నాగరాజు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడుకార్యదర్శులు మారుపాక రాజేష్ భరద్వాజ్, సుమంత్రావు వాస్తవిక గౌడ్, శ్రీమాన్ రెడ్డి, శారద, సబిత, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, సుస్మిత, గోవింద పతి శ్రీనివాస్, లవ కుమార్, కమలాకర్, కొండయ్య, అఫ్జర్, కడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గిరిధర్ రావు, ఏవి రాజేశ్వరరావు వంశీ భీమ్రావు, కర్ణాకర్, రాజ మల్లయ్య, నారాయణ, పాండు, పవన్, లైసెన్స్ సర్వేయర్లు జగన్ తదితరులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 5 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 299 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఎ.ఎన్.సి,జాన్సన్,కోరా విద్యార్థుల విజయం



**కరీంనగర్ టౌన్, జనవరి 5( ప్రజాజ్యోతి):**జనవరి 4వ తేదీన రెడ్డి ఫంక్షన్ హాల్లో,సీతారాంపూర్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో నగరానికి చెందిన ఏ ఎన్ సి, కోరా, జాన్సన్ పాఠశాలల కు చెందిన రిత్విక్ సాయి,జవిత్ సాయి,వరుణ్ సాయి,సహస్ర,బింధుశ్రీ,,తనుప్రియ,ఉసాన్విక తగిన ప్రతిభ కనభరచి వివిధ విభాగాలలో పతకాలు,సర్టిఫికెట్లు సాధించారు.దీనికిగాను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి లు విద్యార్థుల యొక్క ప్రతిభకు మెమెంటోలు పుష్పగుచ్ఛంతో సత్కరించారు.అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతు కరాటే విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందని దేహదారుఢ్యాన్నీ పెంచుతుందని పెర్కొన్నారు. ముున్ముందు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులని ప్రోత్సహించిన తల్లితండ్రులని పాఠ శాల యజమాన్యం శుభకాంక్షలు తెలియజే సారు

# ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కోనరావుపేట: జనవరి.05(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులు జిన్న శ్రీకాంత్ ఉపాధ్యక్షులు చిద్రవేణి నరేష్ ప్రధాన కార్యదర్శి జిన్న అనిల్ కుమార్.లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరఫున పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాక్టర్ రవాణా రంగానికి సంబంధించిన ఇబ్బందులు, బీమా, రోడ్డు భద్రత, ఇంధన ధరల పెరుగుదల వంటి అంశాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా యూనియన్ పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు దేవరాజ్ ప్రభాకర్ రెడ్డి నాగేందర్ రాజయ్య పర్శ రాములు అంజయ్య చందు ప్రశాంత్ పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణా పట్టివేత

## బొలెరో వాహనం సీజ్ ఉ ఇద్దరిపై కేసు

**సుల్తానాబాద్జనవరి 5 (ప్రజాజ్యోతి):** రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మహేంద్ర బొలెరో వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో కదంబపూర్ మానేరు నుంచి కరీంనగర్ వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం గర్రెపల్లి గ్రామ పరిధిలో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో వాహన యజమాని సయ్యద్ వలి కదంబపూర్ తో పాటు డ్రైవర్ షేక్ బషీర్పై కేసు నమోదు చేసి, బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. అక్రమ ఇసుక తరలింపును అరికట్టేందుకు పోలీస్ శాఖ నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఆయన తెలిపారు.



# గ్రామ సంస్కృతిని చాటిన పారమిత ముగ్గుల పోటీ

**కరీంనగర్ టౌన్, జనవరి 5( ప్రజాజ్యోతి ):** స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ కళా ప్రతిభను, సంప్రదాయ విలువలను ముగ్గుల రూపంలో ఆవిష్కరించారు. రంగురంగుల ముగ్గులతో రామకృష్ణాపూర్ గ్రామం కళకళలాడింది. ఈ సందర్భంగా పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం .శ్రీకర్ మాట్లాడుతూ,"విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామ జీవన విధానంతో మమేకమవ్వాలి. అందుకే పారమిత విద్యాసంస్థలు గ్రామంతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి" అని తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు. న్యాయనిర్ణేతలు ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేసి, మొదటి నుండి ఐదవ బహుమతుల వరకు గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీకార్యక్రమంగ్రామంలోపండుగవాతావరణాన్నినెలకొల్పి,సంస్కృతిఉ సంప్రదాయాల విలువను మరోసారి గుర్తుచేసింది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మెన్ డా. ఈ ప్రసాద రావు గెలుపొందిన మహిళలల్ని అభినందించారు. గ్రామ సంస్కృతిని కాపాడడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, "ఇంటికి దీపం ఇల్లాలు" అన్న సామెతకు అద్దం పట్టేలా ఈ కార్యక్రమం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత రెడ్డి ,ఉపసర్పంచ్ మల్లేష్ ,వార్డు మెంబర్లు , మహిళా సంఘ సి . ఏ లు రాదా,కవిత ,గ్రామ పెద్దలు, పారమిత స్కూల్ డైరెక్టర్స్ ప్రసూన,వి. యు.ఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరామర్శ

**కోనరావుపేట: జనవరి.05(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం బావు సాయిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ తల్లి ఇటీవలే మృతిచెందగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట బావసాయిపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరగోని మల్లయ్య గోవిందరావుపేట మాజీ సర్పంచ్ జగన్నాథ్ మల్లారం సర్పంచ్ తిరుపతి రాజేశం మాజీ ఉపసర్పంచ్ చొక్కాల దేవరాజ్ మైనార్టీ నాయకులు యూసుఫ్ షాదుల్ నజీర్ తదితరులు ఉన్నారు.



# మేడారం మహాజాతరకు మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణకుమార్‌లకు మంత్రి సీతక్క ఆహ్వానం

**మంథని, జనవరి 05 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్ లను మంత్రి సీతక్క, వనదేవతల పూజారులు మేడారం మహాజాతరకు ఆహ్వానించారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు కుటుంబ సభ్యుల తో కలిసి హాజరు కావాల్సిందిగా మంత్రి సీతక్క, వనదేవతల పూజారులు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్ లను ఆహ్వానించారు. మంత్రులకు అమ్మ వార్ల జాతర ఆహ్వాన పత్రిక, బంగారం ప్రసాదాన్ని అందజేసారు. మంత్రి సీతక్కతో పాటు వన దేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు మంత్రులను అసెంబ్లీ



ప్రాంగణంలో కలిసి ఆహ్వానించారు.

# నగరపాలక సంస్థ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యం

## నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 5( ప్రజాజ్యోతి):** పారదర్శకంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలు నిర్వహించడమే మా ప్రధాన లక్ష్యం అని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా ముసాదా ప్రకారం నగరపాలక సంస్థ ప్రచురించిన ఓటర్ల జాబితా అభ్యంతాల నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆద్వర్యంలో వివిద పొలిటికల్ పార్టీలతో సమావేశం జరిగింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు, షెడ్యూల్డ్ ప్రకారం ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సుదీర్ఘంగా చర్చించారు. నూతన డివిజన్ల పునర్విభజన, డివిజన్ల వారిగా ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా మ్యాపింగ్, ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్డ్ వివరాలను ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం 66 డివిజన్లకు సంబంధించి ఇటీవల ప్రచురించిన ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై పలు అభ్యంతరాలను పరిశీలన పై వివిధ పార్టీల ప్రతి నిధులు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి తెచ్చారు. దీంతో కమీషనర్ తమ దృష్టికి తెచ్చిన అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి... ఫైనల్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా తయారు చేస్తామని... దృష్టికి తెచ్చిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూనగరపాలక సంస్థ ప్రచురించిన 66 డివిజన్ల ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా పై ఆదివారం వరకు 53 అభ్యతరాలను స్వీకరించామన్నారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని పూర్తి స్థాయిలో పరిగణలోకి తీస్కోని క్షత్ర స్థాయిలో ప్రతి ఓటర్ ను పరిశీలిస్తామని తెలిపారు. వార్డు ఆఫీసర్లతో పాటు బిఎల్ ఓ లను కూడ ఈ ప్రక్రియలో ఇన్ వాల్ చేసి...డివిజన్ల వారిగా ఓజర్లను సవరణ చేసి తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి షెడ్యూల్డ్ ప్రకారం పోలింగ్ బూత్ వారిగా ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం అక్టోబర్ 1 న పబ్లిష్ చేసిన ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రకారం మాత్రమే టీ ఈ మ్యాపింగ్ చేయడం జరిగింది.



ప్రచురించిన ఓటర్ల జాబితా లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు దృష్టికి తెచ్చిన అన్నోన్ ఓటర్లు, డబుల్ సిరిస్ ఇంటి నెంబర్లతో ఉన్న ఓటర్లను గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి ఫిజికల్ ఎక్వైరీ చేయడం జరగుతుందని తెలిపారు. దృష్టికి తెచ్చిన రూరల్ ఓటర్లతో పాటు ఇంటి నెంబర్లు లేని ఓటర్లను కూడ గుర్తించి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరపాలక సంస్థ కు వచ్చిన ప్రతి అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి... ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపడుతామని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలను ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి... పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పొలిటికల్ సమావేశంలో మాజీ మేయర్లు బీజేపి నాయకులు యాదగిరి సునీల్ రావు, డి. శంకర్, అర్బన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ నాయకులు సత్తినేణి శ్రీనివాస్, ఎంఐఎం అద్యక్షులు సయ్యద్ గులామ్ హైమద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ నాయకులు అబ్బస్ సమీ, బర్కత్ అలీ, సీపిఐ నాయకులు మణికంఠ రెడ్డి, పైడిపల్లి రాజు, సిపిఎం నాయకులు ఎం. వాసుదేవ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ నాయకులు బండారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడపు మోహన్, వీర దేవేంధర్ పటేల్, ఆమ్ ఆద్ మీ పార్టీ నాయకులు ముత్తయ్య, వైసీపి నాయకులు రవీంధర్ రెడ్డి, జన సేనా పార్టీ నాయకులు రాజిరెడ్డి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షనర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**వేములవాడ జనవరి, 5: ప్రజాజ్యోతి:** వేములవాడ లో ఎస్. టి. ఓ అధికారి బాలరాజు చేతుల మీదిగా ఈరోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో డైరీ. మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా పంజాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ2023- 24 సంవత్సరంలోరిటైర్డ్అయిన ఉపాధ్యాయులబకాయిలుఇంతవరకు చెల్లించలేదు, ఇప్పటివరకు రావలసిన ఐదుడిఏలుబకాయిలు ఉన్నదిమరిపిఆర్సికూడాప్రకటించలేదుమరియుహెల్త్కార్డు,విషయ ంలో జాప్యం జరుగుతున్నది వెంటనే ప్రభుత్వం స్పందించి మరి ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు వెంటనే హెల్త్ కార్డు మంజూరు చేసి హెల్త్ కార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు కమ్మరి సత్తయ్య. ఐ దేవయ్య. వి శంకరయ్య. జగన్.అంజయ్య. వి భూమయ్య. ఆనందరెడ్డి శ్రీనివాస్. ఆనంద చారి. తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.



# మీ భద్రతే మీభవిష్యత్తు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రజనీ దేవి

**వేములవాడ జనవరి, 5: ప్రజాజ్యోతి.**

విద్యార్థులకు మోటార్ వెకిల్ నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రజనీ దేవి మాట్లాడుతూ,రోడ్డు భద్రత అనేది కేవలం వాహనం నడిపే వారికేకాదు,రోడ్డుఉపయోగించేప్రతిఒక్కరికీసంబంధించినఅంశవ ంనితెలిపారు.ప్రతిరోజుజరిగేరోడ్డుప్రమాదాలకుప్రధానకారణంట్రా ఫి క్నిబంధ నలను పాటించకపోవడ మేనని ఆమెస్పష్టంచేశారు.వాహనం నడిపేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ పెట్టుకోవడం ద్వారాప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చునివివరించారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం,జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యంఇవ్వడంవంటిముఖ్యమైన నియమాలను విద్యార్థులకు సులభంగాఅర్థమయ్యేరీతిలోవివరించారు.అలాగే,అప్రాప్తవయస్సు లోవాహనాలునడపడంచట్టవిరుద్ధమని,ఇలాంటిచర్యలుప్రమాదా లకు దారితీయడమే కాకుండాతల్లిదండ్రులకు కూడా సమస్యలు కలిగిస్తాయని హెచ్చరించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులను కూడా,ట్రాఫిక్నిబంధనలుపాటించేలాప్రోత్సహించాలనిసూచించా రు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం,అతి వేగంగా డ్రైవింగ్‌చేయడం,హెల్మెట్‌లేకుండాప్రయాణించడంవంటిఅలవాట ్లుఎంతటిప్రమాదాలకుకారణమవుతాయోఉదాహరణలతోవివరిం




చారు.చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగామారవచ్చునితెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరుతప్పని సరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వివరించారు,స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనిమోటార్ వెకిల్ చట్టాలు,రోడ్డుభద్రతపై విలువైనసమాచారంపొందారు.విద్యార్థులు అడిగిన సందేహాలకు రజనీదేవి సమాధానాలుఇచ్చి కార్యక్రమాన్నిమరింతఆసక్తికరంగాతీర్చిదిద్దారు.చివరగా,రోడ్డుభద్రపైఅవగాహనకలిగిఉండటంద్వారానేప్రమాదాలనునివారించవచ్చని,"మీభద్రతేమీభవిష్యత్తు"అనేసందేశంతోకార్యక్రమాన్నివిజయవంతంగా ముగించారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూరియా సరఫరా పట్ల రైతులలో ఏ.ఈ.ఓ లు భరోసా కల్పించాలి**

**యూరియా సరఫరా, యాసంగి కు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జనవరి-05:-**

చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా సరఫరా, యాసంగి కు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఏప్రిల్ 8,2026 వరకు 7 తడులలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల అవుతుందని, 7 రోజుల పాటు జగిత్యాల జిల్లాకు, 8 రోజుల పాటు పెద్దపెల్లి జిల్లాకు సాగు నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నీరు అందుబాటులో ఉందని, నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చూడాలని, ఇతర జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, ఎక్కడ నీటి వృధా ఉండడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆఖరి తడులలో సాగునీటి ఇబ్బందులు రాకుండా ముందుగానే ప్రణాళిక బద్దంగా పని చేయాలని, సాగు నీటి విడుదల గురించి రైతులకు ఎప్పటి కప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమాచారం అందించాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటికి ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ-83, డీ-86 కాలువలలో ఎక్కడైనా అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సాగునీటి కాలువల నుంచి నీటి డైవర్షన్ చేయడానికి వీలు లేదని, ఎటువంటి ఒత్తిడి వచ్చిన సాగు నీరు సరిగ్గా వెళ్ళేలా చూడాలని అన్నారు. ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని , స్టాక్ లో ఎటువంటి కొరత లేనందున రైతులందరికీ యూరియా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజులకు మించి అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారిలో భరోసా కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.ప్రతి వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, యూరియా స్టాక్ ఎక్కడ అందుబాటులో ఉంది అనే అంశం రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. రైతులతో వ్యవసాయ అధికారులు నేరుగా సంప్రదింపులు జరపాలని, ప్రస్తుత స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అపోహలను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఎక్కడ కూడా పోలీసుల అవసరం రాకుండా యూరియా పంపిణీ చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కే. శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల జిల్లా లో కల్వకుంట్ల కవిత పర్యటన రద్దు

**ఎల్లారెడ్డిపేట జనవరి 5( ప్రజా జ్యోతి ):**సిరిసిల్ల నియోజకవర్గంలో



జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జనవరి 6, 7 పర్యటన ఖరారైన విషయము అందరికీ తెలిసింది రేపు మంగళ, బుధ పలు మండలాల్లో పర్యటించాల్సిన రూట్ మ్యాప్ తో సహా ఖరారైని కానీ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గము అత్యవసర సమావేశం నేపథ్యంలో రేపు ఎల్లుండి తలపెట్టవలసిన పర్యటన రద్దయినట్టు పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్ బసా కార్యక్రమం మహిళా సంఘాలతో సమావేశం రద్దయిందని మళ్లీ తర్వాలో ప్రకటిస్తామని తెలిపారు.

# సుల్తానాబాద్ పూసాల రోడ్డుపై నూతన సంజన ఫ్యాషన్ ప్రారంభం



**సుల్తానాబాద్ జనవరి 5 (ప్రజాజ్యోతి) :**

సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'సంజన ఫ్యాషన్ణ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించి యజమాని మాటేటి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుల్తానాబాద్ వంటి పట్టణాల్లో వాణిజ్య రంగం విస్తరిస్తుండటం ఆనందకరమని, ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ వ్యాపారంలో మంచి పేరు సంపాదించాలని యజమానికి ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు వేగోళం అబ్బాయి గౌడ్, సాయిరి మహేందర్, గదాస్ రవి. శ్రీనివాస్ రెడ్డి తో పాటు పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం దుకాణాన్ని సందర్శించిన అతిథులు అందుబాటులో ఉన్న తాజా ఫ్యాషన్ దుస్తులను పరిశీలించారు.ద

# జిల్లాలో సీఎం కప్‌ఉ2025 క్రీడల నిర్వహణ

**జనవరి 8న క్రీడాజ్యోతి ర్యాలీతో ప్రారంభం**



**ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**

**జిల్లా యువజనఉక్రీడల శాఖ అధికారి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), జనవరి:**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో పెద్దపల్లి జిల్లాలో సీఎం కప్‌ఉ2025 క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి ఎ. సురేష్ తెలిపారు. ఈ పోటీలకు జనవరి 8న క్రీడాజ్యోతి ర్యాలీతో అధికారికంగా శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.ఈ క్రీడా పోటీలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దశలవారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.వివరాలు **ఇలా ఉన్నాయి:గ్రామ స్థాయి పోటీలు:** జనవరి 17 నుంచి 22 వరకు**మండల స్థాయి పోటీలు:** జనవరి 28 నుంచి 31 వరకు**అసెంబ్లీ స్థాయి పోటీలు:** ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు**జిల్లా స్థాయి పోటీలు:** ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనాలని ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందనిస్పష్టరేశారు.నమోదుకుఈవెబ్‌సైట్‌నుఉపయోగించాల్సిందిగ ాసూచించారునిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని, నమోదు లేకుండా పోటీల్లో పాల్గొనుటకు అవకాశం ఉండదని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9963960063 నెంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఏ.టి.సి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా ఉపాధి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి-05:-** ఏ.టి.సి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా యువతకు తప్పనిసరిగా ఉపాధి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏ.టి.సి సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఏ.టి.సి, ఐటిఐ సెంటర్ ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు, కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి,వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ప్రారంభించిన ఏ.టి.సి సెంటర్ లో సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న దాదాపు 70 మంది ఉద్యోగులకు ఉపాధి లభించడం జరిగిందని అన్నారు.టాటా సంస్థ సౌజన్యంతో షార్ట్ టర్మ్ కోర్సుల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని ,ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఉ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిస్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు శ్రీనివాసు, మల్లికార్జున్, సూపరింటెండెంట్ కృష్ణ వేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 7న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**కలెక్టరేట్‌లో కార్యక్రమం**

**జిల్లా సంక్షమ అధికారి వేణుగోపాల్ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 5:** అంధుల ఆశాజ్యోతి, బ్రెయిలీ లిపి ఆవిష్కర్త లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని జనవరి 7న జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జనవరి 7న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం నందు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, శిశువులు, వికలాంగులు, వయోవృద్ధులు, అంధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.లూయిస్ బ్రెయిలీ అంధుల విద్య, జీవనోపాధి, సామాజిక అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతి సందర్భంగా అందరికీ అవగాహన కల్పించడమే లక్ష్యమని జిల్లా సంక్షమ అధికారి తెలిపారు.

## నారాయణపూర్‌లో సమ్మక్కఉసారలమ్మ జాతర దుకాణాల వేలం సందడి



**సుల్తానాబాద్ జనవరి 5 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ఉకొదురుపాక గ్రామాల మధ్య జరగనున్న సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లు ఊపందుకున్నాయి. జాతరలో భక్తులకు అవసరమైన వివిధ దుకాణాల హక్కుల కోసం నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బహిరంగ వేలం హోరాహోరీగా సాగింది. వ్యాపారులు పోటీపడి పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.వేలం వివరాల ప్రకారం కొబ్బరికాయలుఉబెల్లం దుకాణం రూ.73 వేలుకు, తల్లి ఆరాధన (కోళ్ల) విభాగం రూ.34 వేలుకు, లడ్డుఉపులిహోర దుకాణం రూ.33 వేలుకు, తలనీలాల విభాగం రూ.33 వేలుకు, శీతల పానీయాల దుకాణం అత్యధికంగా రూ.1 లక్ష 80 వేలుకు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తం మీద ఈ వేలం ద్వారా రూ.3 లక్షల 53 వేల ఆదాయం సమకూరింది.ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ గుడుగుల సతీష్, ఉప సర్పంచ్ రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్, సమ్మక్కఉసారలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ పోల్సాని తిరుపతిరావు, కొదురుపాక సర్పంచ్ ఉత్తం కుమారి, ఉపసర్పంచ్ తిరుపతిరావు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, ఎండోమెంట్ శాఖ జూనియర్ అసిస్టెంట్ శేఖర్ వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, మూల హరీష్, రేచవేని శ్రీనివాస్, పొన్నం చంద్రమౌళి గౌడ్, రాజా గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో జరిగే సమ్మక్కఉసారలమ్మ జాతరను విజయవంతం చేయడంలో గ్రామస్తుల సహకారం కీలకమని వారు పేర్కొన్నారు.

## రబీ పంటలకు ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదల షెడ్యూల్

**కాకతీయ ప్రధాన కాలువలో రొటేషన్ విధానం అమలు**

**డీఉ83 నుంచి డీఉ84 ఆయకట్టుకు 5,500 క్యూసెక్కుల నీరు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 5:** రబీ 2025ఉ26 సాగు కాలానికి సంబంధించి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ) నుంచి నీటి విడుదలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. ప్రాజెక్ట్ పూర్తి జలమట్టం (ఎఫ్ఆర్ఎల్) 1091 అడుగులు, పూర్తి సామర్థ్యం 80.5 టీఎంసీగా ఉన్న నేపథ్యంలో, నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు కాకతీయ ప్రధాన కాలువలో రొటేషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.షెడ్యూల్ ప్రకారం డీఉ83 నుంచి డీఉ84 వరకు ఉన్న ఆయకట్టు ప్రాంతాలకు రబీ కాలంలో 7 దఫాలుగా నీటిని విడుదల చేయనున్నారు. ప్రతి దఫాలో 8 రోజుల పాటు 5,500 క్యూసెక్కుల నీటిని కాకతీయ ప్రధాన కాలువ ద్వారా సరఫరా చేయనున్నారు.నీటి విడుదల తేదీలు ఇవేౌడిసెంబర్ 31, 2025 నుంచి జనవరి 8, 2026 వరకుజనవరి 15 నుంచి 23 వరకుజనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకుఫిబ్రవరి 14 నుంచి 22 వరకుమార్చి 1 నుంచి 9 వరకుమార్చి 16 నుంచి 24 వరకుమార్చి 31 నుంచి ఏప్రిల్ 8 వరకుఇక రొటేషన్ విధానంలో భాగంగా,డీఉ54 నుంచి డీఉ94 వరకు 8 రోజుల పాటు 5,500 క్యూసెక్కులు,డీఉ5 నుంచి డీఉ53 వరకు 7 రోజుల పాటు 3,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నీటి వృథ లేకుండా చివరి ఆయకట్టు రైతులకు కూడా సమానంగా నీరు అందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

రైతులు నీటి విడుదల షెడ్యూల్‌ను అనుసరించి పంటల సాగు పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.

## బాల్యవివాహాలతో మానసిక రుగ్మతలు

**- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత**



**రామగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** బాల్యవివాహాలతో మహిళలలు మానసిక రుగ్మతల భారిన పడుతున్నట్లు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత వివారించారు. రామగిరి మండలంలోని బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సోమవారం బాల్యవివాహాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావోఉభేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మహిళలకు ఈ అవగాహన సదస్సు చేపట్టారు. అదే సమయంలో అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరైన మహిళలకు కూడా బాల్యవివాహాల దుష్పరిణామాలపై వివరించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ, బాల్యవివాహ నిషేధ చట్టం గురించి వివరించారు. ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండకముందే వివాహం చేస్తే శారీరక, మానసిక సమస్యలు తలెత్తడంతో పాటు వారి విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకాలు ఏర్పడతాయని తెలిపారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమే కాకుండా బాలికల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదముందని హెచ్చరించారు. పోక్సో చట్టం, ఉన్నత విద్య ప్రాముఖ్యత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, ప్రభుత్వ సంక్షమ పథకాలు వాటి వినియోగంపై స్పష్టత కల్పించారు. అనంతరం డీ అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య నష్టాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసైతే వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తం నష్టపోతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నివారణకు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్ 14446 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, బేగంపేట్ సర్పంచ్ ఎం. చంటి, ఉప సర్పంచ్ రేణుక, అంగన్వాడి టీచర్ సుమత, డీ అడిక్షన్ సెంటర్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -05:-** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య కొంత తగ్గిందని, ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఏం రిజిస్ట్రేషన్ నుంచి టీకాలు వేయించడం, రెగ్యులర్ చెకప్, ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోపం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా ప్రభుత్వ స్కూల్స్ ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలల కు సర్టిఫికేట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డీ సర్వే 82% జరిగిందని ఆ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మార్చి నెలాఖరు వరకు 100% ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని, ఎన్.సి.డి సర్వేలో మధుమేహం బిపి ఉన్నవారికి ప్రభుత్వం తరపున అవసరమైన మెడికల్ కిట్ లు రెగ్యులర్ గా అందించాలని అన్నారు. ప్రతి వారం ఎం.ఎల్.హెచ్.పి లు 50 ఎన్.సి.డి సర్వే శాంపిల్స్ ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో పాజిటివ్ గా తేలిన టిబి కేసుల వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, అవసరమైన చికిత్స, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. పీ.హెచ్.సి లో మరమ్మత్తు గురైన వైద్య పరికరాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో స్పెషలిస్ట్ వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అధికంగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల రోగులు మంచి అభిప్రాయంతో ఉండేలా మన పని తీరు ఉండాలని అన్నారు. వైద్యులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను నిరాకరించడానికి వీలు లేదని అన్నారు.రోగులతో ప్రవర్తించే తీరు పట్ల సిబ్బంది, నర్సులను ఎప్పటికప్పుడు ట్రైన్ చేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఆరోగ్యశాఖ అధికారి వాణిశ్రీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభిప్రాయాల స్వీకరణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 5:** గౌరవ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇటీవల వార్డుల వారీగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, అలాగే పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూపట్టణ పరిధిలోని అన్ని వార్డుల పోలింగ్ స్టేషన్లు ఎక్కువగా గతంలో ఉన్న స్థానాల్లోనే కొనసాగించనున్నట్లు తెలిపారు. అయితే ఎక్కువ ఓటర్లు ఉన్న 11వ వార్డులో అదనంగా ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అలాగే ఓటర్ల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని5వ పోలింగ్ స్టేషన్ను ఇండియన్ మిషన్ సెకండరీ స్కూల్కు,14వ వార్డు పోలింగ్ స్టేషన్ను తెలుగువాడ ప్రభుత్వ పాఠశాలకు మార్చినట్లు తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు గాను 43,845 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయగా, డ్రాఫ్ట్ జాబితాపై మొత్తం 54 అభ్యంతరాలు అందాయని, వాటిని ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.అలాగే కొన్ని వార్డులలో 100 నుంచి 200 ఓట్ల వరకు నమోదు పొరపాట్లు ఉన్నట్లు గుర్తించామని, వాటిని కూడా సవరిస్తామని స్పష్టం చేశారు.సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా, ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేసేలా అందరి సహకారంతో ఎన్నికలు నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి పీఎంపీఅసోసియేషన్ ఆధ్వర్యంలోసర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులకు సన్మానం



**వేములవాడ, జనవరి, 5:(ప్రజాజ్యోతి).** అనంత పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన =పూ చిలక బాబు గారికి మరియు చందుర్తి మండల కేంద్రం చందుర్తిలో ఉప సర్పంచ్ గెలుపొందిన =ఎజూ బత్తుల క్రాంతి వార్డు సభ్యులుగా చందుర్తి నేరెళ్లరాజేందర్, సీనియర్ వైద్యులు సల్ల నర్సయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండికరీం సన్మానముచేయడంజరిగింది .కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిరిగిరి కాంతారావు ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్ మరియు ఉపాధ్యక్షులు వాసం నారాయణ, గౌరవ అధ్యక్షులు రాజలింగం ఇస్మాయిల్, బొప్ప శంకర్ ,స్వామి,అజీవ్,వద్మారెడ్డి జగన్,సత్యనారాయణ,రాజేశంగంగరాజు,,ప్రభాకర్,భూమయ్య,నిఖిల్,పెమహేష్,శివ ,చిలుక శ్రీనివాస్,తదితరులుపాలుగోన్నారు.

# గాయత్రి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**రంగాపూర్‌లో 50 మంది వాలంటీర్లతో సేవా కార్యక్రమాలు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 5:** పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్ మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా సేవాభావంతో గ్రామ అభివృద్ధికి ముందుకొచ్చిన గాయత్రి కళాశాల విద్యార్థుల సేవలు అభినందనీయమని అన్నారు. తమ గ్రామాన్ని శిబిరానికి ఎంపిక చేసినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులకు గ్రామ పంచాయతీ తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని, చదువుతో పాటు ప్రాయోగిక జ్ఞానం పొందేందుకు సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. సమాజ సేవ వ్యక్తిత్వ వికాసానికి మూలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ శ్రావణ్, ఐదవ వార్డ్ మెంబర్ ఈర్ల సంతోష్ వెన్నెల, పంచాయితీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం పీ శారద, ఇన్చార్జి హెచ్ఎం ఆర్ స్వామి పాల్గొన్నారు.ఎన్ఎస్ఎస్ శిబిరం తొలి రోజు కార్యక్రమంగా జడ్పీ హైస్కూల్ ఆవరణలో కలుపు మొక్కలు తొలగించడం, శుభ్రత పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ. సమద్, అధ్యాపకులు ఎం.డి. ఖాదర్, ఎన్. ఆమని తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ టెన్త్ పిల్లలకు సైకిళ్ల పంపిణీ

**బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ**

**కోనరావుపేట:జనవరి.05(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యానభ్యసిస్తున్న పిల్లలకు ప్రోత్సహంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహాయంతో సైకిళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మోదీ కానుక ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు సైకిల్లు ఎంతగానో ఉపయోగపడతయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీహరి ఉపసర్పంచ్ లంబ రాజు యాదవ్. వార్డ్ మెంబర్ లు పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ జిల్లా నాయకులు. మండల నాయకులు.. బూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు విద్యార్థులు, పాల్గొన్నారు.





# కొండగట్టు అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ స్పెషల్ ఫోకస్

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఫోన్**

**రంగంలోకి కలెక్టర్!**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 5( ప్రజాజ్యోతి):** కొండగట్టు అంజన్న క్షేత్ర అభివృద్ధిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. పర్యటన ముగిసిన 48 గంటల లోపే గిరిప్రదక్షణ అంశంపై స్పందించి కార్యరంగంలోకి దిగారు.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డి సి సి అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు పవన్ కళ్యాణ్ స్వయంగా ఫోన్ చేసి, గిరిప్రదక్షణ నివేదిక పంపాలని కోరారు. తన పర్యటనను విజయవంతం చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఈ సందర్భంగా పవన్ కృతజ్ఞతలు తెలిపారు.పవన్ కళ్యాణ్ పిలుపుతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను క్షేత్రస్థాయి సర్వేకు కోరారు.కలెక్టర్ సత్యప్రసాద్ నేతృత్వంలో రెవెన్యూ, ఫారెస్ట్, ఎండోమెంట్ అధికారులు గిరిప్రదక్షణ ప్రాంతాన్ని క్షణ్ణంగా పరిశీలించారు.అభివృద్ధి ప్రణాళికలో ఏమున్నాయి త్వరలో పవన్ కళ్యాణ్ కు అందజేయబోయే నివేదికలో ఈ క్రింది వసతులపై దృష్టి సారించనున్నారు.గిరిప్రదక్షణ మార్గాన్ని భక్తులకు అనుకూలంగా తీర్చిదిద్దడం,తాగునీరు, వాష్ రూమ్స్, విశాలమైన పార్కింగ్ సౌకర్యం,భక్తుల కోసం గిరిప్రదక్షణ దారి పొడవునా హనుమాన్ భక్తి గీతాలతో కూడిన మ్యూజిక్ సిస్టం ఏర్పాటు తది తర అంశాల పై కలెక్టర్ అధికారులతో చర్చించారు.**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందన:**కొండగట్టు అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ చూపించిన చొరవ అభినందనీయం. ఇచ్చిన మాట ప్రకారం 48 గంటల్లోనే స్పందించి నివేదిక కోరారు. త్వరలోనే పూర్తిస్థాయి రిపోర్ట్ ను ఆయనకు అందజేస్తాం.

# టీఎన్జీవీఏ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) జనవరి 5:** తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ (టి ఎన్ జి వి ఏ) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండర్‌ను పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. విజయ భాస్కర్ మరియు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. శ్రీదేవీ పాల్గొని, వెటరినరీ వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడంలో వెటరినరీ వైద్యుల పాత్ర కీలకమని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో (టి ఎన్ జి వి ఏ జిల్లా అధ్యక్షులు పి. రాజేందర్, కార్యదర్శి సయ్యద్ సాదిఖ్, అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్, కోశాధికారి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు అహ్మద్ పాషా, సంయుక్త కార్యదర్శులు రేఖరాణి, స్రవంతి, శంకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అగ్నివేశ్, పబ్లిసిటీ సెక్రటరీ వేణు, కార్యవర్గ సభ్యులు వెంకన్న, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్

**అరైవ్ అలైవ్ల అవగాహనతో విద్యార్థులకు రోడ్డు భద్రత పాఠాలు**

**ఉ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జనవరి 5:** రోడ్డు ప్రమాదాలతో జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రంగంపల్లి లోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్లో 'అరైవ్ అలైవ్ల అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరమవుతాయని, ప్రతి ప్రయాణం సురక్షితంగా మారుతుందని తెలిపారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని వివరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ఐ రవీందర్, కాలేజ్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చెయాలి

**బాల కార్మికుల నిర్మూలనకు సమిష్టిగా పరిచేయాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 5 (ప్రజాజ్యోతి):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోపాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షంచాలని ఆడిషినల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు అందరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమలు, హొటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు సమిస్టిగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బడీడు పిల్లలు అందర్నీ పాఠశాలల్లో చేర్పించాలని పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన ప్రత్యేకంగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మ, ఇంచార్జి జిల్లా సంక్షమ అధికారి సుగుణ, టాస్క్ పోర్స్ ఏసీపీ సతీష్, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, లేబర్ కమిషనర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, క్వాలిటీ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సీడీపీవోలు, పోలీస్, లేబర్, బాలల రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు మరియు స్థానాచార్యులుమృతి

**వేములవాడ జనవరి, 5: ప్రజాజ్యోతి:** శ్రీ అప్పాల భీమాశంకర్ శివైక్యం చెందారు.స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తులలో ఆధ్యాత్మికభావాన్నిపెంపొందించిన మహోన్నత వ్యక్తిమనల్నివిడిచివెళ్లడంవేదమూర్తులవాడవేములవాడకు తీరని లోటు. మనభారత ప్రధాని నరేంద్ర మోడీ వేములవాడ దర్శనం లో శ్రీ బీమయ్య పంతులు స్థానాచార్యులు గా ప్రధానికి ఆశీస్సులు అందచేశారు.



మొట్టమొదటి సరిగావేములవాడ రాజన్న దర్శనంకుప్రధానిరావడం, వారికిదగ్గరఉండిశ్రీరాజేశ్వరస్వామి వారికి ప్రసాదం ఇవ్వడం, ఆశీర్వచనం ఇవ్వడం. అప్పల బీమన్నకు కల్గిన అదృష్టం. వేములవాడ ప్రజలకు బీమన్న మృతి ఒక తీరని లోటు

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

## దుగ్యాల-పెద్దపల్లిలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 5:** పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్లో సోమవారం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ హాజరయ్యారు.సన్నాహక సమావేశంలో ప్రసంగించిన దుగ్యాల ప్రదీప్ కుమార్ రానున్న పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అజేయమైన శక్తిగా ఎదగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపే ప్రధాన లక్ష్యం అని, సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడం బీజేపీ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు.ప్రదీప్ కుమార్ ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం, అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కట్టుబడి పనిచేయడం ముఖ్యమని అన్నారు. ఆయన అన్నారు: cఅందరూ కలిసి కట్టుగా పనిచేస్తే తప్పకుండా విజయం సాధించగలము.cకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం, సీనియర్ నాయకులు ఠాగూర్ రామ్ సింగ్, తంగెడ రాజేశ్వరరావు, కామణి రాజేంద్రప్రసాద్, రాజం మహంత కృష్ణ, గుడ్ల సతీష్, పోల్సాని సంపత్ రావు, ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఓల్లే తిరుపతి, కొప్పుల మహేష్, పూరెల్ల రాజేశం, గుడిపాటి సంతోష్ రెడ్డి, ఉప్పు కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, పూదరి హరీష్, గాధ సతీష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, ముంజ రాజేందర్, పిట్టల వినయ్, మోసంపల్లి శ్రీధర్, ఫహీం వెంకటకృష్ణ, కుక్క అంజి, మధుకర్ వినోద్, సోడా బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

## అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ జనవరి, 5:ప్రజ జ్యోతి:** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి,ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్షవరకుభక్తులుతరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు




చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తేపర్యాటకులకుప్రత్యేకఅనుభూతి కలుగుతుందని చెప్పారు. ప్రాంతంఎత్తైనప్రదేశంకావడంతో ఒకఎయిర్‌క్రాఫ్ట్‌మోడల్‌ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు.మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికితరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు.వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయినహరితహోటల్ను మిగిలిన పనులుపూర్తి చేయాలి.

# బోధి యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సన్మానం



**కోనరావుపేట: జనవరి.05(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బోధి యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్నీ ఘనంగా సన్మానించి.ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బోధి యూత్ నాయకులు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో ఎన్నికైన సర్పంచులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యాఉవైద్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నాచించారు.సర్పంచు మిర్యాకర్ బాలాజీ మాట్లాడుతూ తమపై ఉంచిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు గ్రామాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డ్ సభ్యులు పరశు రాములు లక్ష్మ తిరుపతి నాగేష్ అజయ్ బోధి యూత్ అధ్యక్షులు అరుణ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు బీసీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 5:** బహుజన ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో, మంగళవారం పెద్దపల్లి జిల్లాకు చెందిన బీసీ సర్పంచులకు సన్మానం నిర్వహించనున్నట్లు వేదిక అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ జస్టిస్ బి. చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని శ్రీమన్నారాయణ తెలిపారు.జిల్లాలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన సర్పంచులను ప్రత్యేకంగా ఆహ్వానించామని, వారిని సన్మానించడం ద్వారా స్థానిక లీడర్ల మన్ననను, ప్రోత్సాహాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# సిసి రోడ్లు,మురుగు కాల్వల నిర్మాణానికి శంఖుస్థాపన



**కరీంనగర్ టౌన్, జనవరి 5 (ప్రజాజ్యోతి):** విద్యానగర్ 21 వ డివిజన్ లో 20 లక్షలతో సిసి రోడ్లు,మురుగు కాల్వ నిర్మాణానికి, రాంచంద్రాపూర్ కాలనీ 11 వ డివిజన్ లో 25 లక్షలతో సిసి రోడ్లు,మురుగుకాల్వ నిర్మాణానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ అంతర్గత రోడ్లు,మురుగు కాలువలు నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మిగిలిపోయిన అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో బోనాల శ్రీనివాస్,వరాల నర్సింగం,చేవెళ్ల మల్లికార్జున్, ఊరడి లత,వెన్నం రజితా రెడ్డి మిర్యాల శ్రీధర్ రెడ్డి,గుడిపాటి రమణా రెడ్డి,తాళ్లపల్లి మహేష్ గౌడ్, భూపతి జగన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,సుతారి శ్రీనివాస్,నాగరాజు, అనిత,స్వప్న,కవిత తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జనవరి 5:** శివ సాయి గ్రూప్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం సంస్థ డైరెక్టర్ కమల శివ సాయి ఘనంగా ఆవిష్కరించారు.క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కమల శివ సాయి మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధిలో అన్ని వాటాదారులు భాగస్వామ్యం కావాలని, అందరి వంతు సహకారం, సంకల్పం ఎంతో అవసరమని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరు శ్రీమన్నారాయణ, అలాగే సంస్థ ప్రతినిధులు దూడమ్ లక్ష్మనారాయణ, ఇరుగురాల హారతి, దుర్గం లక్ష్మి, దూడం కళ్యాణి, గెల్లు శ్రీలత, పెరుక రోజా రాణి, మంగ శ్రీనిధి శ్రీను పాల్గొన్నారు.



# తహసీల్దార్‌ను కలిసిన సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు

**తిమ్మాపూర్ జనవరి 5( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్రె శ్రీనివాసరెడ్డిని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత-అనిల్ గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా ఆఫీసులో కలిశారు. తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం గ్రామంలో సర్వే నెంబర్ 6లో అన్యాకాంతమవుతున్న స్థలాన్ని పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలను వెంటనే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే సర్వేయర్‌ను పంపి సర్వే చేయిస్తానని హామీ




ఇచ్చారు.

# గ్రంథలయ సంస్థ చైర్మన్ పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సుల్తానాబాద్ జనవరి 5 (ప్రజాజ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ తండ్రి మృతి చెందడంతో, వారి నివాసానికి చేరుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ మృతుడి తనయుడు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ దుఃఖ సమయంలో దేవుడు కుటుంబానికి అపారమైన మనోధైర్యం, బలాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. తమ కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా



ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కుమ్మర సంఘ భవనంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**కోనరావుపేట: జనవరి.05(ప్రజా జ్యోతి) :**
కొనరావుపేట మండలం నిజామాబాద్ లో మండల కుమ్మర సంఘ భవనంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండల కుమ్మర సంఘ క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం కొనరావుపేట మండలం లోని 28 గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ప్రజాసేవకు ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు మౌలిక సదుపాయాల కల్పన పారిశుధ్యభివృద్ధి విద్యా వైద్య రంగాలలో ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో కొనరావుపేటమార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ సెస్ వైస్ చైర్మన్ తిరుపతి బిజెపి మండల అధ్యక్షలు మిర్యాల్కర్ బాలాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు షేక్ ఫిరోజ్ పాషా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షలు మల్యాల దేవయ్య శాలివాహన కుమ్మర సంక్షమ సంఘం అధ్యక్షలు వంగపల్లి పరశురాములు శ్రీనివాస్ దేవరాజు రాము శోభన్ బాబు పరశురాములు రాజయ్య అంజయ్య భూమలింగం





రవి వివిధ గ్రామాల అధ్యక్షలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ 13వ వార్డ్ మెంబర్ తలారి గౌండయ్యకు మాల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ముస్తాబాద్, జనవరి 5 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోని 13వ వార్డ్ మెంబర్‌గా ఇటీవల ప్రజల విశ్వాసంతో ఎన్నికైన తలారి గౌండయ్య ని ముస్తాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం ముస్తాబాద్ పట్టణంలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ, సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల సంక్షమం, పేదల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై తలారి గౌండయ్య ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. తలారి గౌండయ్య మాట్లాడుతూ, తనపై ప్రజలు ఉంచిన



నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా, 13వ వార్డ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మాల సంఘం నాయకులు, సభ్యులు తనకు అందించిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, సంఘ సభ్యులు, వార్డ్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఉత్సాహభరితంగా ముగిసింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, జనవరి5 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ విస్తృత పర్యటన



**సుల్తానాబాద్ జనవరి 5 (ప్రజాజ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ఆరేపల్లి రాహుల్ నివాసాన్ని ఎంపీ సందర్శించారు. ఇటీవలే రాహుల్‌కు జన్మించిన కుమారుడిని ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో పాటు విద్యా, విజ్ఞానాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో క్షమసమాచారాలు తెలుసుకుని, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే ప్రజాప్రతినిధుల ముఖ్యమైన బాధ్యత అని అన్నారు. సుల్తానాబాద్ ప్రజలతో తన అనుబంధం విడదీయరానిదని, వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ పర్యటనకు మద్దతు తెలిపారు.

# శాతవాహన నూతన రిజిస్ట్రార్ ను సత్కరించిన అధ్యాపకులు

**కరీంనగర్‌టౌన్,జనవరి5(ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతనంగా రిజిస్ట్రార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆచార్య పి సతీష్ కుమార్ ను ఈరోజు కాంట్రాక్ట్ సహాయ ఆచార్యుల సంఘం కలిసి అభివృద్ధి చెందడం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయకర్త డాక్టర్ జోసఫ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ



అభివృద్ధికి తాము ఎల్లవేళలా పాటుపడతామని నూతనంగా విచ్చేసిన రిజిస్ట్రార్ అభివృద్ధి పనులతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. కే రాజు, డా. కే తిరుపతి, డా.కృష్ణకుమార్,డా. కిరణ్, డా. అజయ్, డా. రవి కుమార్, డా.విజయకుమార్, డా.రమేష్ రెడ్డి, డా.ప్రసాద్, డా. మనోజ్ కుమార్, డా. మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడింగ్ లో నిబంధనలు పాటించాలి

**-తేడాలు వస్తే సహించేది లేదు-అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం**

**-క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి ):** టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్, లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజూరాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపు ప్రభుత్వాల బాధ్యత

**- పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**



**రామగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :**సింగరేణి సంస్థలో సేవలందించి పదవీ విరమణ చేసిన కార్మికుల సామాజిక భద్రతకు ప్రభుత్వం మరింత బలం చేకూర్చాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం సెంటనరీ కాలనీలో రిటైర్డ్ సింగరేణి కార్మికులు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రిటైర్డ్ కార్మికులకు అందుతున్న పెన్షన్ జీవన వ్యయాలకు సరిపోని పరిస్థితిలో ఉందని పేర్కొంటూ, దానిని రూ.10 వేల వరకు పెంచాలనే డిమాండ్‌ను ఇప్పటికే పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ అంశంపై రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తానని, రిటైర్డ్ కార్మికుల న్యాయమైన హక్కులు సాధించే వరకూ వెనుకడుగు వేయనని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థ గతంలో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో కాకా వెంకటస్వామి చూపిన దూరదృష్టి, నాయకత్వమే తనకు ప్రేరణగా నిలిచిందని ఎంపీ పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో కార్మిక సంక్షేమం, పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణను తన ప్రాధాన్య కర్తవ్యాలుగా తీసుకున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి ద్వారా కార్మికులు, ప్రజల ప్రయాణ కష్టాలు గణనీయంగా తగ్గాయని అన్నారు. ప్రాంత యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు వంశీకృష్ణ వెల్లడించారు. ఈ దిశగా గత పార్లమెంటు సమావేశాల్లో చేసిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.100 కోట్ల పెట్టుబడితో ఒక సంస్థ స్థాపనకు అంగీకరించినట్లు తెలిపారు. ఇది అమలులోకి వస్తే పెద్దపల్లి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో చారిత్రక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎంపీ వెల్లడించారు. ఈ నిధుల్లో భాగంగా ఇప్పటికే రూ.1.5 కోట్లను అటవీ శాఖకు విడుదల చేసి అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. రాబోయే రోజుల్లో రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, స్థానికులకు ఆదాయ వనరులు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. రిటైర్డ్ సింగరేణి కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమమే తన రాజకీయ ప్రస్థానానికి కేంద్ర బిందువని పేర్కొన్న ఎంపీ వంశీకృష్ణ, గతంలో ఎంపీగా వివేక్ గారు, కాకా వెంకటస్వామి సింగరేణి కార్మికుల కోసం చేసిన సేవలను కొనసాగించే బాధ్యత తనపై ఉందని అన్నారు. కార్మికుల ఆశీస్సులు, సహకారంతో వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు చెలకల జవహర్, నూనె రాజేశం, వేగోల్లపు మల్లయ్య, పట్నం సత్యనారాయణ, తోట మొండయ్య, సమ్మయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో జపాన్ షిటోరియు సికో కాయి కరాటే మంథని విద్యార్థుల ప్రతిభ

**- 9 బంగారు... 21 వెండి పథకాలు కైవసం**




**మంథని, జనవరి 05 (ప్రజాజ్యోతి):** జాతీయ కరాటే పోటీల్లో జపాన్ షిటోరియు సికో కాయి కరాటే మంథని విద్యార్థులు ప్రతిభ హనుమకొండ జిల్లా పరకాలలో మయూరి గార్డెన్ లో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు సికో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మంథని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్స్, క్యాడేట్స్ కటా, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనపరిచి తొమ్మిది బంగారు పథకాలు, 21 వెండి పథకాలు పథకాలు సాధించారు . బంగారు పథకాలను జోగుల అభిరామ్, మాచర్ల శివ, వాసంశెట్టి ఉదయ్ కుమార్, ఎలివేణి నిషిత్, జడగాల మనస్వి, శాన్వి, అరణ్య, సహస్ర, అక్షత సాధించారు. వెండి పతకాలనుకేసరి సహస్ర, అంజలి, వైష్ణవి, బి సహస్ర లు కైవసం చేసుకున్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను శిటోరియు షికో కాయి కరాటే, కియో ఇండియా అధ్యక్షుడు భరత్ శర్మ , తెలంగాణ ప్రతినిధి పాలకుర్తి పాపయ్య, కార్యనిర్వాహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజర్ మాడ సంపత్, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి, కోశాధికారి మల్లికార్జున గౌడ్, దర్యా పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, శిక్షకులు జడగల శివాని, ఇన్స్ట్రక్టర్ రామ్ శెట్టి జయకృష్ణ, నాగెల్లి రాకేష్, కావేటి శివ గణేష్ లు అభినందించారు.

# మాజీ జడ్పీటీసీ పరామర్శించిన

**ఎంపీ వంశీ కృష్ణ**

**ఐుగ్గారం జనవరి 5(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు బాధినేని రాజేందర్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సోమవారం గోపులాపూర్‌లోని వారి నివాసానికిచేరుకొనిబాధినేనిరాజేందర్ ను పరామర్శించారు.అనంతరం బాధినేని రాజేందర్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# మంథని మున్సిపల్ కమిషనర్ కు ఓటరు జాబితాపై బోయినిపేట 6వ వార్డు ఓటర్ల అభ్యంతరం

**మంథని, జనవరి 05 (ప్రజాజ్యోతి):**
మంథని మున్సిపాలిటీ ఆరవ వార్డ్ బోయినపేట పరిధిలో ఓటరు జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఓటర్లు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. బోయినిపేట 6వ వార్డులో ఉన్న దాదాపు 146 ఓటర్లను మంథని మున్సిపాలిటికి 4 కిలో మీటర్ల దూరములో ఉన్న శ్రీరామ్ నగర్ 5వ వార్డులో కలిపారన్నారు. దీంతో బోయినిపేట ఒకే వీధిలో ఉన్న ఓటర్లను 6వ వార్డులో, 5వ వార్డులో ఓటర్లను విభజించి బొక్కలవాగు అవతల ఉన్న శ్రీరామ్ నగర్ కలిపిరన్నారు. దీంతో తాము అభివృద్ధికి చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికి మా బోయినిపేట గ్రామం, వార్డులో చాల ఇబ్బందులు ఉన్నాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రెండు వార్డులుగా విభజించారని మున్సిపాలిటీ పరిధిలోని 5వ, 6వ వార్డులో ఉన్న ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు, వివాహం అయిన మహిళ ఓటర్లను, వార్డులో నివాసం లేని వారి పేర్లను జాబితా నుండి తొలగించకుండా తప్పులతడకలతో ఓటరు జాబితాను ప్రకటించిరన్నారు. తమ అభ్యంతరములు పరిశీలించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.
కార్యక్రమంలో గంట సత్యం, మిర్యాల శ్రావణ్, పర్వవేన సంతోష్, పర్వవేన శ్రీకాంత్, వోల్లాల వంశీ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో పటేల్ క్రికెట్ లీగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కొండ దేవయ్య పటేల్,రజనీకాంత్ సంగాని**

**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్**

**వేములవాడ, జనవరి 5 :ప్రజా జ్యోతి.**
వేములవాడ పట్టణంలో తేది 09,10,11 న మున్నూరు కాపు పటేల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ జరుగుతుందనీ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన సారి కరీంనగర్ జిల్లా కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగిందని, ఈ సారి వేములవాడ పట్టణంలో జరుపుతున్న ఈ టోర్నమెంట్ కి తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి 50కి పైగా క్రికెట్ టీములు తలపడనున్నాయని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పటేల్ యువత వస్తున్నారని, వారికీ అన్ని విధాలా సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పటేల్ క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ను కొండ దేవయ్యతోపాటు, తెలంగాణ



రాష్ట్ర జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ రజినీకాంత్ సంగాని, పొలాస నరేందర్, మారం కుమార్, కొప్పుల ప్రసాద్, రాచర్ల రాజు, తోగరి కరుణాకర్, సిర్రం ప్రసాద్ కొప్పుల స్వామి లు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# కోరుట్లలో విద్య వ్యాపారంగా మారిందా

**10వ తరగతి విద్యార్థులపై ప్రైవేట్ పాఠశాలల తీవ్ర ఒత్తిడి**

**ఎంఈఓ తక్షణమే చర్యలు తీసుకోవాలి -మహమ్మద్ ముజాహిద్ డిమాండ్**

**కోరుట్ల, జనవరి 5 ప్రజాజ్యోతిః**



కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకుల మోజుతో 10వ తరగతి విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి మోపుతూ వారి శారీరక, మానసిక ఆరోగ్యాలను ప్రమాదంలోకి నెడుతున్నాయని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచే రాత్రి 9 గంటల వరకు నిరంతర తరగతులు నిర్వహించడం ఆర్‌టీఈ యాక్ట్‌ఉ2009 ఆత్మకు పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. చిన్న వయసు విద్యార్థులపై ఈ రకమైన బలవంతపు చదువు విధానం వారి మానసిక ఒత్తిడిని పెంచుతూ, భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ అంశంపై కోరుట్ల మండల విద్యా అధికారి తక్షణమే జోక్యం చేసుకుని సంబంధిత పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న తరగతులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ కూడా ఈ వ్యవహారంలో స్పందించి, విద్యార్థుల ఆరోగ్యం, హక్కులను పరిరక్షించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా, విద్యార్థి కేంద్రంగా విధానాలు అమలు చేయాలని సూచించారు.

# ఎన్నికల లెక్కలు తేల్చాల్సిందే అభ్యర్థులకు ఎంపీడీఓ ఆదేశం

**బీర్ పూర్, జనవరి 5 (ప్రజా జ్యోతి):**




ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులందరూ తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని బీర్ పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన బుక్‌లెట్లలో ఎన్నికల ఖర్చు వివరాలను పూర్తి చేయాలి. నమోదు చేసిన మొత్తానికి సరిపడా అసలు బిల్లులు మరియు వోచర్లను జతపరచాలి. ఈ పత్రాలతో రేపు మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలి అన్నారు. ఆడిటర్ అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ తో తమ ఖర్చుల వివరాలను వెరిఫై చేయించుకోవాలి. అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న పక్షంలో, వాటిని కార్యాలయంలో అందజేసి తప్పనిసరిగా రసీదు పొందాలని ఎంపీడీఓ సూచించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

# వైకుంఠధామాల్లో కనీస సౌకర్యాల కల్పన

**ఆఖరి మజిలీలో ఎవరు అవస్థలు పడవద్దు**

**మొట్టమొదటిసారిగా కాటి కాపరి నియామకం**

**గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్**

**ఎండపల్లి,జనవరి 5 (ప్రజా జ్యోతి):**
మండలంలోని గుల్లకోట గ్రామంలో, వైకుంఠధామాల్లో కనీస సౌకర్యాల



కల్పనకు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ శ్రీకారం చుట్టారు, వైకుంఠధామాల్లో అభివృద్ధికి, అన్ని విధాలుగా, ఒక్కొక్కటిగా కనీస సౌకర్యాల కల్పనలో దృష్టి పెట్టి పలువురుని ఆలోచింప చేస్తున్నారు, గత కొన్ని రోజులుగా వైకుంఠధామం చెట్లు చేమలతో అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు, పరిశుభ్రత లోపించడం, నీటి సదుపాయం లేకపోవడం, బోరు ఉన్న నీళ్లు రాకపోవడం, విద్యుత్ వైర్లు ఉన్న దీపాలు అక్కడక్కడ వెలుగకపోవడం, గతంలో ఉన్న బోరు మోటర్ ని దొంగలు ఎత్తుకెళ్లడం లాంటి పరిస్థితి నుండి సమస్యల నుండి పరిష్కారం కొరకు స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నూతనంగా కొలువుదీరిన గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్, స్మశాన వాటిక అభివృద్ధిపై, ప్రత్యేక దృష్టి పెట్టి, కేవలం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని లక్ష్యంగా చేసుకొని, అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టారు, అందులో భాగంగా, వైకుంఠధామంలో కాటి కాపరి లేక చాలా ఇబ్బందులు తలెత్తాయి,ఎవరైనా చనిపోతే శవాన్ని పూర్తిగా కాలే వరకు ,ఎవరు లేక ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. దీని గమనించిన సర్పంచ్ వెంటనే సమస్య పరిష్కారం కొరకు కాటి కాపరి నీ నియమించారు అలాగే చెట్లు చేమలతో ఉన్న పరిసరాలను పరిశుభ్రత వైపు మలుచుతున్నారు,స్నానం చేయడానికి నీటి సదుపాయాన్ని సమకూరుస్తున్నారు రాత్రిళ్ళు, విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేస్తున్నారు, దహన సంస్కారాల కోసం వచ్చేవారికి స్నానాల కోసం కొత్త బోరు మోటార్ వేయించి నీరు షవర్లు ద్వారా స్నానం చేయడానికి ఏర్పాట్లు చేయించారు. ఇలా ప్రజలకు ఆఖరి మజిలీ కి అవస్థలు పపడకుండాఉండాలని,ఇలా అనతీ కాలంలోనే గ్రామంలోని ప్రజా సమస్యలపై, వైకుంఠధామాల్లో ప్రజల సౌకర్యార్థం కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి అభివృద్ధి ధ్యేయంగా దూసుకు వెళుతున్న గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ను గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులకు సన్మానం

**మేడిపల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఉప సర్పంచ్ లుగా ఎన్నికైన మేడిపల్లి మండలం తొంభరావుపేట సర్పంచ్ నల్ల గంగారెడ్డి,భీమారం మండలం లింగంపేట సర్పంచ్ వెల్మ సుప్రియ హరీష్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులను ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి జన సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీస్కెళ్లి ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షంచారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి జన సంక్షమ సంఘం అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజారెడ్డి,కోశాధికారి కాలగిరి రాజేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,కొప్పెర లింగారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు, మేడిపల్లి,భీమారం మండలాలకు చెందిన ఆయా గ్రామాల రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మాజీ జడ్పీటీసీ పరామర్శించిన ఎంపీ వంశీ కృష్ణ



**బుగ్గారం జనవరి 5(ప్రజాజ్యోతి):**
బుగ్గారం మండల తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు బాధినేని రాజేందర్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సోమవారం గోపులాపూర్‌లోని వారి నివాసానికిచేరుకొనిబాధినేనిరాజేందర్ ను పరామర్శించారు. అనంతరం బాధినేని రాజేందర్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## దివ్యాంగుల 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**కోరుట్ల జనవరి 05 ప్రజాజ్యోతిః**
కోరుట్ల పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో జగిత్యాల దివ్యాంగుల పట్టభద్రుల సంఘం మరియు జగిత్యాల జిల్లా దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు,ఎస్సై చిరంజీవి లు ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు దివ్యాంగుల హక్కులు, సంక్షమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అబ్దుల్ అజీజ్, వడ్నాల శ్రీనివాసరావు, ఓం ప్రకాష్, ఫిరోజ్ భాయ్, సాయి, ఇంతియాజ్, నిఖిల్, మనోజ్, నసీం భాయ్ తదితర దివ్యాంగ మిత్రులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**జగిత్యాల టౌన్, జనవరి 05,ప్రజాజ్యోతిః**
ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన శివదీక్షలు

**వేములవాడ జనవరి, 5: ప్రజాజ్యోతి.**
తెలంగాణలోనేప్రసిద్దపుణ్యక్షత్రంఅయినవేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామిఅనుబంధదేవాలయమైనభీమేశ్వరఆలయంలోశివదీక్షలు ప్రారంభమయ్యాయి. శివస్వాములఓంనమశ్శివాయనామస్మరణతో ఆలయంమార్మోగింది. ఆలయంలోనిఅభిషేకమండపంలో ఆలయ అర్చకులు అధ్వర్వంలో దాదాపు 200 మంది శివ భక్తులు శివుడి మాలధారణ ధరించారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ వేశారు. ప్రతి యేట శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగొద్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి వేములవాడ రాజన్న క్షత్రంలో ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కల్గుతాయని భక్తుల విశ్వాసం. దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు. రాజన్న స్వాములు సత్రం, బండా. చందు,గురు స్వామి, సత్రం ప్రధాన కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సామ. వీరరమణయ్య, మరిమడ్ల లింగన్న, ఏడపల్లి. విష్ణు, జెల్లీ. శ్రీనివాస్, చెన్నడి. గోవర్ధన్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.







## బాలికల స్వీయ సంరక్షణ యోజన బాలికల ఆత్మ రక్షణకుశిక్షణ తరగతులు



**జగిత్యాల టౌన్, జనవరి 05,ప్రజాజ్యోతిః**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన బాలికల స్వీయ సంరక్షణ యోజన బాలికల ఆత్మ రక్షణకు నిర్వహించిన పథకం లో భాగంగా 2026 జనవరి 05 సోమవారం రోజున జగిత్యాల జిల్లాలోని అంతర్గామ, తాటి పెల్లి, కల్లెడ, పలు ఉన్నత జడ్పీహెచ్ఐ పాఠశాలల్లో బాలికలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇట్టి శిక్షణ తరగతులు వారి ఆత్మ రక్షణకై మరియు వారి స్వీయ రక్షణకై బాలికలు ఎందులో కూడా తక్కువ



కాకూడదు అని ప్రతి క్రీడలు ముందుంటూ జిల్లా రాష్ట్రస్థాయి క్రీడల్లో విజయాలు సాధిస్తారని భావిస్తూ ఇట్టి కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంతర్గమ్ తాటి పెల్లి కల్లెడ వారు పేర్కొన్నారు వీరికి శిక్షకులుగా కరాటే కోచ్ కామ్లే గంగాధర్, పవన్ కరాటే అకాడమీ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## అగ్రవర్ణ పేదలకు సంక్షమ పథకాలు అందజేయాలి

### -జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు కల్పించాలి-ఈడబ్ల్యూఎస్ సర్టిఫైట్ల జారిలో అలసత్వం వద్దు




**జగిత్యాల టౌన్,జనవరి 05,ప్రజాజ్యోతిః**
అగ్రవర్ణాలోనిపేదలకుప్రభుత్వసంక్షమ పథకాలువర్తింపజేయాలనీ ఓసి జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఓసి జెఏసీ నాయకులు ఓసి వర్గాలకు సంబంధించిన పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సోమవారం రోజున ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. 2026 జనవరి 11 న వరంగల్ లో నిర్వహించనున్న ఓసి ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలనీ కోరుతూ జగిత్యాల వైశ్య భవన్ లో ఓసి నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం నాయకులు కలెక్టరెట్ కు వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓసి జేఏసీ నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి, అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల రాజేందర్ శర్మలు మాట్లాడుతూరాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఓసి కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఓసి వర్గాలకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా జనరల్ స్థానాల్లో ఓసి అభ్యర్థులే పోటీచేసేలా రాజ్యాంగ సవరణ చేయాలనీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ డబ్ల్యూఎస్ సర్టిఫైట్లు ఓసిల్లోని ప్రతి విద్యార్థికి విద్య, ఉద్యోగాల్లో సహాయం పడేలా ఉండాలన్నారు. ఓసి వర్గాలకు చెందిన 10 శాతం ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫైట్ల జారిలో జగిత్యాల జిల్లాలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిబంధనల మేరకు వెంటనే జారీ చేయాలనీ కలెక్టర్ ను కోరారు. సమావేశంలో నాయకులు దేవరశెట్టి జనార్దన్ మోతే ఉమాపతి శర్మ, ప్రసాద్ రావు, బండ పెల్లి చంద్రశేఖర్, రేణికుంట శ్రీనివాస్, అ్కనపల్లి కాశినాథం, అయిల్నేని స్వప్న, వెంకటేశ్వర్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**పేదలకు భరోసా..ఆర్థిక ఇబ్బందుల్లో ఊరట**

**- 37 మంది లబ్ధిదారులకు 12,46,000 లక్షల సహాయం**

**కోరుట్ల జనవరి 05 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణం మరియు కోరుట్ల మండలానికి చెందిన మొత్తం 37 మంది లబ్ధిదారులకు .12,46,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేదలు మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషి నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు గిరి ప్రదక్షణకు మహర్దశ

**- కొండగట్టు గిరిప్రదక్షణ కొరకు రోడ్డు పరిశీలన**

**- అరుణాచలం, సింహాచలం తరహాలో గిరిప్రదక్షణ ఏర్పాట్లకు ప్రణాళిక రూపకల్పన**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**మల్యాల,డిసెంబర్ 5,ప్రజా జ్యోతి:**
కొండగట్టు గిరి ప్రదక్షణకు మహర్దశ ప్రారంభం కానుంది. గిరి ప్రదక్షణ చేసే భక్తుల సౌకర్యాల దృశ్య ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతంలో భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం కొండగట్టు గిరి ప్రదక్షణ రోడ్డు మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకొండగట్టు ఆలయం చుట్టూ భక్తులు గిరిప్రదక్షణ చేయడానికి కావాల్సిన ఏర్పాట్ల గురించి రెవిన్యూ, ఫారెస్ట్, ఆర్ ఆ బి, పంచాయతీ రాజ్ మరియు సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గిరిప్రదక్షణ కొరకు ముఖ్యంగా రోడ్డు విస్తారంగా ఉండాలని మార్గ మధ్యలో భక్తులకు త్రాగునీరు, శౌచాలయాలు, విశ్రాంత కేంద్రాలు తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. అలాగే గిరిప్రదక్షణ కొరకు అంచనా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అరుణాచలం, సింహాచలం తరహాలో గిరిప్రదక్షణ ఏర్పాట్ల కు ప్రణాళిక చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇందుకుగాను దాదాపు 40 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు, విద్యుత్ దీపాలు, అటవీ శాఖ అనుమతుల గురించి మరియు పనుల అంచనా వ్యయాల గురించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. 1150 మీటర్ల రహదారి ఫారెస్ట్ పరిధిలోకి వస్తుందని గుర్తించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. కొండగట్టు గిరి ప్రదక్షణకు అటవీ శాఖ పూర్తిగా సహకారం ఇస్తుందని, ఫారెస్ట్ భూమికి బదులుగా ఎండోమెంట్ భూమి ఇచ్చే ప్రతిపాదన ఆలయ అధికారులకు జిల్లా అడవి శాఖ అధికారి తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి మాదాసు రవి ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కొండగట్టు ఈవో శ్రీకాంత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి కే.మహేష్.**

**ఎండపల్లి, జనవరి 5, (ప్రజా జ్యోతి):**
మండలంలోని రైతులు ప్రతి ఒక్కరు రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి కే.మహేష్ తెలిపారు, ఎవరైతే గతంలో రైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోలేదో, వాళ్లకు వ్యవసాయ శాఖ నుండి కొన్ని మెసేజ్ లు, వస్తున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ,రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకొని వారు మీ పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డ్ ,ఆధార్ లింక్ ఉన్న ఫోన్ తీసుకొని వెళ్లి, మీ సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఇదివరకే దరఖాస్తు చేసుకున్న రైతులు



మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మండలంలోని రైతులకు సూచించారు,అలాగే గుల్లకోట క్లస్టర్ రైతు వేదికలో మోతాదులో పంటలలో యూరియా వాడకంపై శాస్త్రవేత్తలచే దృశ్య సమావేశంలో ఉదయం 9.30 గంటలకు రైతులకు అవగాహన కార్యక్రమం ఉంటుందని రైతులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించి తద్వారా పంటలలో మోతాదుపై యూరియా వాడకంపై రైతులు అవగాహన పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారిని లావణ్య కోరారు,

# బిలాల్ మస్జిద్ ఫిల్టర్ బెడ్ పునఃప్రారంభం



**కోరుట్ల,జనవరి 05 ప్రజాజ్యోతి:**
కోరుట్ల పట్టణం బిలాల్‌పూర్‌లోని బిలాల్ మస్జిద్‌లో ఫిల్టర్ బెడ్‌ను ఈరోజు పునఃప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి మస్జిద్ సదర్ మొహమ్మద్ జానీ, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ అన్వర్ ముఖ్య అతిథులుగా హాజరై ఫిల్టర్ బెడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ చంద్ పాషా, మొహమ్మద్ ఫాజిల్ మస్తాన్‌తో పాటు మస్జిద్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే జీవన రక్షణ విద్యార్థులే మార్పుకు దూతలు

**-హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాన్ని కాపాడుకోండి**




**జగిత్యాల టౌన్, జనవరి 05,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాస వారోత్సవాలలో భాగంగా, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ (డీటీఓ) అధికారి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి కీలక భద్రతా సందేశం అందించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, విద్యార్థులు కూడా ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళనకరమని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రోడ్డు దాటేటప్పుడు నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. విద్యార్థుల జీవితం అమూల్యమైనదని, వారు దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ రోడ్డు ఉపయోగించే సమయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ఎడమ వైపు నడవడం, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వంటి నియమాలు కచ్చితంగా పాటించాలని హితవు పలికారు. ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాన్ని శాశ్వతంగా మార్చగలదు అని హెచ్చరిస్తూ, రోడ్డు భద్రతను జీవితంలో భాగంగా మార్చుకుని కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. జగిత్యాల జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రోడ్డు భద్రత దూతలుగా మారి అవగాహనను మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎంవీఐలు వెంకన్న, అభిలాష్ రియాజుద్దీన్, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు జానకి, రాము, కవితతో పాటు విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే వార్డు రూపురేఖలు మార్చేస్తా

## 29వ వార్డు అభివృద్ధిపై స్పష్టమైన దృష్టితో ముందుకొచ్చిన గట్టు రాకేష్



**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో నెలకొన్న సమస్యలపై పూర్తి అవగాహనతో, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ముందుకు వస్తున్నానని గట్టు రాకేష్ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించి గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. వార్డు సమస్యలపై సంపూర్ణ అవగాహన 29వ వార్డులో డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులలో సమస్యలు తలెత్తకుండా చూస్తానని తెలిపారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తనను నమ్మిన ప్రజల కోసం ఎల్లవేళలా అండగా ఉంటూ పనిచేస్తానని గట్టు రాకేష్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.. హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో 29వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేస్తూ వార్డు అభివృద్ధిని వేగవంతం చేస్తానని అన్నారు. వార్డు ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, నిజాయితీతో నిబద్ధతతో కూడిన పరిపాలన అందిస్తానని గట్టు రాకేష్ హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతానని, ప్రతి సమస్యకు కార్యాచరణతో కూడిన పరిష్కారం చూపిస్తానని అన్నారు. 29వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ఆశయమని తెలిపారు. ఒక అవకాశం ఇచ్చి వార్డు ప్రజలు ఆశీర్వదించాలని వేడుకున్నారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలి



**కోనరావుపేట: జనవరి. 05(ప్రజా జ్యోతి):** పోస్ట్ ఆఫీస్ సేవలు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశీరాం అన్నారు సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల కు పోస్ట్ ఆఫీస్ అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు అనంతరం డివిజన్ సూపరింటెండెంట్ శివాజీ మాట్లాడుతూసబ్ పోస్ట్ ఆఫీసులో అన్ని రకాల సేవలు అనగా రికరింగ్ డిపాజిట్ సుకన్య సమృద్ధి యోజన, సినియర్ సిటిజన్స్, కిసాన్ వికాస్ పాత్ర, సెవింగ్స్ అకౌంట్ తపాల జీవితభీమా మొదలగు సేవలను స్పీడ్ పోస్ట్ మనీ ఆర్డర్ బుకింగ్స్ సేవలు ఉన్నాయని ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్లా జిల్లా పోస్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ వేణు సర్పంచులు అంబడి చైతన్య, పశువుల పోచయ్య ఉపసర్పంచ్ జింక రేవతి వార్డు మెంబర్ జింక వెంకటి తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య అవసరం

## ఎంఈఓ పోతు ప్రభాకర్



**ధర్మారం,జనవరి 5(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్,మండల విద్యాధికారి ప్రభాకర్ తో కలిసి కంప్యూటర్ విద్యను ప్రారంభించారు.ఈ సందర్భంగా పి.ఎం. షేక్ మాట్లాడుతూ... నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ విద్య అత్యంత ఆవశ్యకమనీ ఎందుకంటే ఇది విద్యార్థులకు ప్రపంచవ్యాప్త సమాచారానికి, మెరుగైన్న రీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుందనీ,డిజిటల్ ప్రపంచంలో సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన ప్రాథమిక డిజిటల్ అక్షరాస్యతను అందిస్తుందన్నారు.అలాగే మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య అనేది అభ్యాస ప్రక్రియను ఆసక్తికరంగా, సమర్థవంతంగా మార్చడమే కాకుండా,రోజువారీ జీవితంలో,వృత్తిలో విజయం సాధించడానికి ఒక ప్రాథమిక సాధనంగా మారిందని అన్నారు.అనంతరం పీఎం షేక్ చింతలపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.పర్యవేక్షణలో భాగంగా ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులతో విద్యాప్రగతిని పరీక్షించి ప్రశంశలు అందించారు.రెండు తరగతులకు ఒకే గదిలో చదువు చెబుతున్నారు.వేరొక నూతన తరగతి గది మంజూరు చేయుటకు మన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని పీఎం షేక్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనచార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్ గ్రామ సర్పంచ్ సూర రజిత,అమ్మ ఆదర్శపాఠశాల ఛైర్ పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య,జిల్లా రిసోర్స్ పర్సన్ రవి,ఉప సర్పంచ్ భైరి సురేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీలత విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఒడితల ప్రణవ్



**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ని జమ్మికుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడితల ప్రణవ్ మాట్లాడుతూ జమ్మికుంట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి నరేష్ తను ఐదు సంవత్సరాలలో తన వార్డులో ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలతో నూతన సంవత్సర క్యాలెండర్ తయారు చేయడం వినూత్నంగా ఉందని శ్రీపతి నరేష్ ని అభినందించారు.. రాబోయే రోజులలో జమ్మికుంట పట్టణ ప్రజలకు మరిన్ని సేవలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు.

# కోరుట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 6 క్రికెట్ వేలం పూర్తి









**కోరుట్ల, జనవరి 05 (ప్రజాజ్యోతి):** కోరుట్ల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్‌కు టైటిల్ స్పాన్సర్‌గా మాజీ శాసన సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కీ.శే. శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం ఆయన కుమారుడు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు వ్యవహరిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా నిర్వహించిన ఆటగాళ్ల వేలం పాటలో మొత్తం 245 మంది క్రికెట్ ఆటగాళ్లు పాల్గొనగా, 165మందిఆటగాళ్లు అమ్ముడుపోయారు. టోర్నమెట్ఆర్గనైజర్లు గా మొయిజ్,బాలరాజు, షబ్బీర్,మోసిన్ వ్యవహరిస్తున్నారు.వేలం పాటలో టాప్ 5 ఆటగాళ్లుగా రవి కిరణ్ 14,800, రిజ్వాన్ 14,000, ముదస్సిర్ 14,000,అర్షద్ 13,600, సోహెల్ 12,800 లుగా నిలిచారు.

# అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్,ఉపసర్పంచ్ కు సన్మానం



**కొడిమ్యాల,జనవరి 05,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-4లో నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి,ఉపసర్పంచ్ ఇరికి మమతను అంగన్వాడీ టీచర్ అర్చన,ఏఎన్ఎం మహేశ్వరి, ఎమ్ఎల్హెచ్పి సాయిజ సత్కరించారు.సర్పంచి ద్వారా టిహెచ్ఆర్ తల్లులకు ఇవ్వడం జరిగింది.తదనంతరం శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అంగన్వాడీ నూతన కమిటీలో సర్పంచ్ ఛైర్మెన్ గా,12 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆశాలు,స్థానికులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన

## పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన

## బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ

**బుగ్గారం జనవరి05 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల కేంద్రంలోని శేకల్ల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజున చిన్నారుల కోసం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సాంప్రదాయ పద్ధతిలో అన్నప్రాసన నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. అలాగే చిన్నారుల శారీరక-మానసిక అభివృద్ధికి పోషకాహారం ఎంత ముఖ్యమో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ , ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్య, వార్డు సభ్యులు, తల్లులు,గ్రామ ప్రజలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పల్లె దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ మహేష్

**ధర్మారం జనవరి5(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్,ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్,ఎంపీడీవో వి. సుమలత అధికారులను కమ్మరిఖాన్ పేట గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ ను అధికారులు శాలువాలతో సన్మానించారు. మహేష్ వెంట కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, నాయకులు ఉన్నారు.



# ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా ముదిరాజ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం



**ముస్తాబాద్, జనవరి 5 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల విట్టల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్ కులానికి చెందిన బిడ్డలు సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలుపొందిన సందర్భంగా వారికి ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బంధనకల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిగురు నరేష్ ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నికైన ముదిరాజ్ ప్రజాప్రతినిధులందరికీ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల విట్టల్ , ప్రధాన కార్యదర్శి జింక పవన్ , జే. లా. శ్రీకాంత్ , మాజీ అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ , ఉపాధ్యక్షులు కంచం నరసింహులు, జినుక మల్లేశం, గాద్దర్ల రామచంద్రం, విద్యాధర్ , సహాయ కార్యదర్శులు గీస బిక్షపతి, జాల బిక్షపతి, సోమరి పేట నరసింహులు, నిమ్మల రాములు గార్లతో పాటు మండలంలోని పలు గ్రామాల అధ్యక్షులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సమాజం రాజకీయంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని, ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# నూతన సంవత్సరు క్యాలెండర్ ఆవిష్కరణ

## బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి ఐదు (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో నూతన సంవత్సర క్యాలెండర్ను బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సోమవారం రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శీలారపు పర్వతాలు నాయకులు ఈర్ల శంకర్ రాగుల రాజ్ కుమార్ దుస్స సాయి తదితరులు పాల్గొన్నారు.



# డీజీపీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్సై క్రాంతి

## సైబర్ క్రైమ్ లో సేవలు అందించిన ఎస్సై క్రాంతి



**ధర్మారం జనవరి5(ప్రజా జ్యోతి న్యూస్):** సైబర్ క్రైమ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దొంగతుర్తి గ్రామానికి చెందిన లైశెట్టి క్రాంతి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి,ఐపీఎస్ అధికారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందజేశారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని టీజీ సిఎస్బి హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తూ సైబర్ నేరాలను రూపుమాపడంలో, సైబర్ నేరస్థులను గుర్తించి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి,ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు 2025 సంవత్సరానికి ఈ అవార్డు దక్కింది.సైబర్ క్రైమ్ లో అందించిన సేవలకు గాను ఎస్సై క్రాంతికి ఉత్తమ అవార్డు దక్కడంతో దొంగతుర్తి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్

**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. వంతడుపుల గ్రామం లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఉడుత వెంకటేష్ రౌంటాల అభినాష్‌రెడ్డి చెందిన ఇసుక ట్రాక్టర్ లను పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ల ను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.



# ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం




**జమ్మికుంట, జనవరి05 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఓటరు ముసాయిదా జాబితాపై కమిషనర్ ఆయాజ్ పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకని రాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజు కుమార్ ఇతర పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలు పౌష్టికా ఆహారం తీసుకోవాలి

## సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు

**ధర్మారం,జనవరి5(ప్రజా జ్యోతి న్యూస్):** పౌష్టికాహారమే విద్యార్థులకు శ్రీరామ రక్ష అనీ, ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధర్మారం మండలం చామనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు అన్నారు.సోమవారం రోజున చామనపల్లిలోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్య,ఆహార జాగ్రత్తలపై ఆరోగ్య లక్ష్మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు హాజరై మాట్లాడుతూ పిల్లలు,తల్లులు ఆరోగ్యాంగా ఉండాలంటే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న ఆహారపదార్థాలతో పాటు ఆకుకూరలు,పాలు,గుడ్లు వినియోగించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎర్ర రాజుబాయి,ఆరోగ్యలక్ష్మ కమిటీ సభ్యులు,గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.



# కొలనురు లో ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**కోనరావుపేట: జనవరి.05(ప్రజా జ్యోతి) :**
కోనరావుపేట మండలం కొలనూర్ లో ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గన్నీ సోమవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులోఅధ్యక్షులు మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మామిండ్ల దేవయ్య, కుల పెద్దమనిషి గా యాట ముత్తయ్య కోశాధికారి( క్యాషియర్) మంత్రి మహేష్ఉపాధ్యక్షులు దుద్దేటి రాములు,సెక్రటరీ మామిండ్ల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేస్తామని సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు.



# అక్రమ ఇసుక రవాణా నిర్మూలనకు చెక్ పోస్ట్ ఏర్పాటు

## పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట, జనవరి05 (ప్రజాజ్యోతి ):**
అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా నియంత్రించడానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఇసుక లారీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వే బిల్లులు, డీడీలు ఉంటేనే ఇసుక తరలించాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ సమావేశం

**సుల్తానాబాద్ జనవరి 5 ( ప్రజా జ్యోతి ):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులతో మున్సిపల్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటరు జాబితా, వార్డు డిలిమిటేషన్ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముసాయిదా ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు జాగ్రత్తగా పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ సూచించారు. ఓటర్ల పేరు చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పులు, వార్డు విభజనలో లోపాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా తెలియజేయాలని కోరారు. అందిన అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన చోట వార్డు డిలిమిటేషన్ జాబితాను సవరించనున్నట్లు తెలిపారు.ఓటరు జాబితా ఖచ్చితత్వమే ప్రజాస్వామ్య ఎన్నికల న్యాయసత్వానికి పునాదిగా నిలుస్తుందని, అందువల్ల అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే అసలైన శక్తి..

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :**
రాజకీయ పార్టీల్లో కార్యకర్తలే సర్వస్వమని, కానీ ప్రస్తుతం కార్యకర్తలు తమ శక్తిని తామే మరిచిపోతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏ పార్టీలో అయినా కార్యకర్తలే సుప్రీం అని పార్టీని నిలబెట్టేది నాయకులు కాదనీ, నికాస్సైన కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఎక్కడ చూసినా కోవర్టుల కోటలు ఎక్కువయ్యాయని, కానీ వారిపై చర్యలు తీసుకునే నిజమైన అధికారం కార్యకర్తలకే ఉందని స్పష్టం చేశారు. ఎవరిని సస్పెండ్ చేయాలి, ఎవరిని ప్రశ్నించాలన్నది కార్యకర్తలే నిర్ణయించగలరని పేర్కొన్నారు. కార్యకర్తల్లో ప్రశ్నించే తత్వం పెరిగితే 'కోవర్టు' అనే పదమే మాయమవుతుందని వాక్యానించిన ఆయన కాంగ్రెస్ నాయకులు పనిచేయకుండా విమర్శలకే పరిమితమవుతారని, కానీ నిలదీస్తే వెనుకడుగు వేస్తారన్నారు. మనం ప్రశ్నించం అన్న ధైర్యంతోనే మనపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, మంథని ఎమ్మెల్యే మంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు గడిచినా రామగిరి మండలంలో అభివృద్ధి ఆనవాళ్లు కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాలుగేళ్లలో అభివృద్ధి చేయలేదనికి ప్రశ్నించిన వారంతా ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. దుద్దిళ్ళ కుటుంబం దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా ప్రాంతానికి ఏమి చేశారో చెప్పాలని నిలదీశారు. సింగరేణి సంస్థను నిలబెట్టేందుకు కార్మికులు తమ రక్తం చిందిస్తుంటే, వారి సొమ్మును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆటల కోసం ఖర్చు చేయడం అన్యాయమని తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రాంత కార్మికుల సంక్షమం కోసం పాలకులు ఏ ఒక్క పనైనా చేశారా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో ప్యాకేజీ తెస్తానన్న మాటలను నమ్మి గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు మోసపోయారని వ్యాఖ్యానించారు. మహాదేవ్‌పూర్‌లో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఓడిపోయిన రెబల్ అభ్యర్థిని శ్రీధర్ బాబు పరామర్శించడం, గెలిచిన నాయకుడిని పక్కన పెట్టడం ప్రజలకు, ఆ పార్టీ కార్యకర్తలకు అవమానకరమని పుట్ట మధూకర్ ఈ సందర్భంగా విమర్శించారు. అమాయకత్వంతో మౌనంగా ఉంటే పాలకులు రాజ్యాలు ఏలుతారని, ప్రజలు బానిసలుగానే మిగిలిపోతామని హెచ్చరించారు.



# మహిళలకు చీరల పంపిణీ




**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను సర్పంచ్ బంగారు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ రాజమల్లు. తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



**ధర్మారం,జనవరి5( ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో బాధితుల కుటుంబాలను సోమవారం రోజున పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరమర్శించారు. ధర్మారం మండల కేంద్రంలో సాక్ష రిపోర్టర్ కళ్ళెం స్వామి రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఎంపీ వంశీకృష్ణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా కటికేనపల్లి గ్రామానికి చెందిన అనపురం లింగయ్య గౌడ్ మృతి చెందగా,కొత్తూరు గ్రామంలో మేకల కుమారస్వామి తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటమే ప్రజాప్రతినిధిగా ముఖ్యమైన నా బాధ్యతని పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు.అనంతరం నూతన సర్పంచ్,వార్డు సభ్యులను ఎంపీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ,లింగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# వామ్మో చిరుత..

**కొనరావుపేట: జనవరి.05(ప్రజా జ్యోతి)**



కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామ శివారులో చిరుత సంచారం గొర్రెల మందపై దాడి చేసి గొర్రెలను వెత్తుళ్లగా గొర్ల కాపరి బొడ్డు శంకర్ అరవడంతో చిరుత గొర్రెను తిని అక్కడే వదిలిపెట్టి వెళ్ళింది వెంటనే గ్రామాల్లోకి వచ్చి చిరుత సంచరిస్తుందని తెలపడంతో అందరూ చాకచభ్యంగా పంట పొలాల నుంచి గ్రామంలోకి వచ్చారు గ్రామ రైతులు పంట పొలాల వద్దకు వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారు అటవీ అధికారులు చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు